



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబరు 10, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




లక్ష కోట్ల అవినీతికి

## మూసీ స్కెచ్

- లక్ష కోట్ల అవినీతికి మూసీ స్కెచ్
- కమీషన్లు రావనే సంక్షేమ పథకాలను
- పక్కనపెట్టి.. మూసీకి గ్రీన్‌సిగ్నల్
- బీఆర్ఎస్ ఉన్నంత వరకూ భయం వద్దు
- లక్షన్నర కోట్లలో లక్ష కోట్లకు ఎసరు
- కాంగ్రెసోళ్లు కమీషన్లు రావనే సంక్షేమ పథకాలను పక్కనపెట్టిండ్రు
- రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

# మీరే మా వారధులు: సీఎం రేవంత్

- డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ సభలో సీఎం రేవంత్
- ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు
- ఇకపై సర్కారీ బడులంటే గర్వపడేలా వ్యవస్థల్ని నిర్మిస్తున్నాం
- ప్రజలు గతంలో రెండుసార్లు కోరి కొరివిదెయ్యాన్ని తెచ్చుకున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్య
- ప్రభుత్వాన్ని పడగొడతామని బిల్లారంగాలు రంకెలేస్తున్నారంటూ కేటీఆర్, హరీశ్‌లపై ధ్వజం
- నక్కద్రాక్షపళ్లకు ఆశపడ్డట్టే వాళ్లకు మళ్లీ అధికారం రాదని జోస్యం

హైదరాబాద్: 'మీరే మా ప్రతినిధులు. మా వారధులు. మేము ఏ నిర్ణయం తీసుకున్నా కింది స్థాయికి తీసుకెళ్లాల్సింది మీరే. ప్రభుత్వం ఎన్ని పాలసీలు చేసినా పిల్లలు వచ్చేది మీ దగ్గరికే. మేము ఎన్ని చేసినా అమలు చేయాల్సిన పిల్లర్స్ మీరే. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దేది మీరే. తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి మీరే బాధ్యులు. మీ సమస్యల్ని పరిష్కరించే బాధ్యత నాది. భావితరాలను నిర్మించే బాధ్యత మీది'అని డీఎస్సీ-24లో ఎంపికైన ఉపాధ్యాయులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంపికైన 10,006 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడానికి ప్రభుత్వం బుధవారం ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, రాజ్యసభ ఎంపీ అభిషేక్ సింఘ్వీ, ఎమ్మెల్సీ కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో కొందరు అభ్యర్థులకు సీఎం, మంత్రులు నియామక పత్రాలు



(మిగతా 2వ పేజీలో)



# సన్నబియ్యం 67% ఇవ్వలేం!

- 58% ఔట్ టర్న్‌పై రూ.300 నష్టపరిహారం ఇవ్వాలి
- క్యాబినెట్ సబ్‌కమిటీకి రాష్ట్ర రైస్‌మిల్లర్ల స్పష్టీకరణ
- మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అక్టోబరు 9 : సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే 67 శాతం బియ్యం రికవరీ రాదని, 58 శాతమే వస్తుందని రైస్‌మిల్లర్లు.. మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. ఈ మేరకు సన్నబియ్యం ఔట్ టర్న్ నష్టశాతాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మిల్లింగ్ ప్రక్రియ, సీఎంఆర్ డెలివరీ సజావుగా సాగాలంటే.. క్వింటాలుకు రూ.300 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కాస్ట్‌షీట్ ప్రకారం ధాన్యం నిల్వలపై తరుగుదల కింద 1 శాతం డ్రైయేజ్ చార్జీలను మిల్లర్లకు చెల్లించాలని, ఆరేళ్ల బకాయిలు కూడా విడుదల చేయాలని అన్నారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వ చేసినందుకుగాను ప్రతి నెలా

(మిగతా 2వ పేజీలో)





# సన్నబియ్యం 67% ఇవ్వలేం!

- 58% ఔట్ టర్న్‌పై రూ.300 నష్టపరిహారం ఇవ్వాలి
- క్యాబినెట్ సబ్‌కమిటీకి రాష్ట్ర రైస్‌మిల్లర్ల స్పష్టీకరణ
- మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, అక్టోబరు 9 : సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే 67 శాతం బియ్యం రికవరీ రాదని, 58 శాతమే వస్తుందని రైస్‌మిల్లర్లు.. మంత్రివర్గ ఉపసంఘానికి తెలిపారు. ఈ మేరకు సన్నబియ్యం ఔట్ టర్న్ నష్టశాతాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మిల్లింగ్ ప్రక్రియ, సీఎంఆర్ డెలివరీ సజావుగా సాగాలంటే.. క్వింటాలుకు రూ.300 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కాస్ట్‌షీట్ ప్రకారం ధాన్యం నిల్వలపై తరుగుదల కింద 1 శాతం డ్రైయేజ్ చార్జీలను మిల్లర్లకు చెల్లించాలని, ఆరేళ్ల బకాయిలు కూడా విడుదల చేయాలని అన్నారు. రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వ చేసినందుకుగాను ప్రతి నెలా

(మిగతా 2వ పేజీలో)


# రతన్ టాటా అస్తమయం



- ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస..
- దేశ పారిశ్రామిక రంగానికి దశ దిశ చూపిన ధీశాలి

**ఆదాయంలో 65 శాతం దాతృత్వానికే..**

**కరోనాపై పోరుకు రూ.1,500 కోట్లు విరాళమిచ్చిన వితరణశీలి**

**ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని 'నానో' తెచ్చిన టాటా.. గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు.**

ముంబై: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ నావల్ టాటా బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించి.. పేదవాడి కారు కలను తీర్చాలని 'నానో' తెచ్చిన టాటా గొప్ప వితరణశీలి. యువతకు ఆదర్శప్రాయుడు. విలువలపై వ్యాపార సామ్రుజ్యాన్ని నిర్మించిన దార్శనికుడు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. రతన్ టాటా మృతిని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. ఆయన తనకు గొప్ప మిత్రుడు, గురువు, మార్గదర్శకుడు అని చెప్పారు. రతన్ టాటా మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపం ప్రకటించారు. ఆయనొక విజనరీ బిజినెస్ లీడర్, అసాధారణమైన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు సుస్థిరమైన నాయకత్వాన్ని అందించారని చెప్పారు. మెరుగైన సమాజం కోసం కృషి చేశారని, ఎన్నో సేవా కార్యక్రమాలకు చేయూత అందించారని గుర్తుచేశారు. విద్యా, వైద్యం, పారిశుధ్యం, జంతు సంరక్షణ తదితర రంగాల్లో విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. విశిష్టమైన వ్యక్తిత్వంతో ఎంతోమందికి ఆప్తుడైన రతన్ టాటా దూరం కావడం చాలా బాధాకరమని ఉద్ఘాటించారు. రతన్ టాటా కుటుంబానికి ప్రధాని మోదీ సానుభూతి ప్రకటించారు. 'రతన్ టాటా ఒక టైటాన్' అని ప్రశంసిస్తూ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా 'ఎక్స్'లో పోస్టు చేశారు. రతన్ టాటా ఇక లేరు అనే నిజాన్ని తాను అంగీకరించలేకపోతున్నానని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు.

### వివిధ రంగాలలో రతన్ టాటా సంస్థలు

రతన్ టాటా 1937 డిసెంబర్ 28న ముంబైలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు నావల్ టాటా, సూనూ టాటా. ముంబై, సిమ్లాలో విద్యాభ్యాసం చేశారు. అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చదివారు. అవివాహితుడైన రతన్ టాటా 1962లో టాటా సన్స్‌లో చేరారు. 1991 నుంచి 2012 దాకా, తర్వాత 2016 నుంచి 2017 టాటా సంస్థ చైర్మన్‌గా సేవలందించారు. పారిశ్రామిక రంగానికి అందించిన

(మిగతా 2వ పేజీలో)

# మీరే మా వారధులు: సీఎం రేవంత్



అందజేశారు. అంతకుముందు సీఎం మాట్లాడుతూ భవిష్యత్తు తెలంగాణ తరాలను నిర్మించడానికి సంపూర్ణ కృషి చేయాలని సభకు హాజరైన వేల మంది ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కేసీఆర్ కొడుకు, అల్లుడు, బిడ్డకు ఉద్యోగాలిస్తే కాదు.. వేలాది, లక్షాలాది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చిన నాడే తెలంగాణ పండుగ చేసుకుంటుందని చప్పట్లతో ఆయనకు తెలియజేయాలని వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వ బడుల్లో చదువుతున్నామని గర్వంగా చెప్పుకునేలా..**

'ప్రభుత్వ బడులకు పంపాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి కూలీ అయినా సరే వారి పిల్లలను కాన్వెంట్, ప్రైవేటు స్కూళ్లకు పంపాలనుకుంటున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో కలిపి 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులుంటే... కేవలం 10 వేల ప్రైవేటు పాఠశాలల్లో ఏకంగా 34 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు బడుల్లో మీకంటే గొప్పగా చదువుకున్న వాళ్లు, అనుభవం ఉన్న వాళ్లు ఉన్నారా? దీనికి కారణం ఏమిటో మీరు ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్నట్లు విద్యార్థులు గర్వంగా చెప్పుకొనేలా వ్యవస్థలను నిర్మిస్తున్నాం. వచ్చే 100 ఏళ్లకు అవసరమైన విద్యా విధానాన్ని రూపొందించడానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళితో విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్‌తోపాటు అటెండర్లను పెట్టాం. ప్రతి స్కూల్‌లో టాయిలెట్స్, మంచినీరు, క్లాస్‌రూమ్స్‌ను తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నాం'అని సీఎం రేవంత్ అన్నారు. అలాగే వెయ్యి రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఎండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లుగా తీర్చిదిద్దనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ. 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తామని.. తొలి విడతగా 25 నియోజకవర్గాల్లో నిర్మాణ పనులను ఈ నెల 11న ప్రారంభిస్తున్నట్లు సీఎం వివరించారు.

**సర్కారు బడుల్లో సీఎంలు, రాష్ట్రపతులను తయారు చేయాలి..**

'తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించి ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, సీఎంలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉంది. నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే సీఎం అయ్యా. ఉపముఖ్యమంత్రి భట్టితోపాటు కేశవరావు, కోదండరాం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారు. అబ్దుల్ కాలం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే గొప్ప శాస్త్రవేత్త కావడంతోపాటు రాష్ట్రపతి అయ్యారు'అని సీఎం రేవంత్ గుర్తుచేశారు.

**రూ. 15 వేలకే ఇంజనీర్ దొరుకుతున్నా రూ. 60 వేలిచ్చినా మేస్త్రీ దొరకట్లేదు..**

రాష్ట్రంలోని ఐటీఐలను టాటా గ్రూపు భాగస్వామ్యంతో 75 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రూ. 15 వేలకే ఉద్యోగం చేయడానికి ఇంజనీర్లు వస్తున్నారని... కానీ నైపుణ్యంగల మేస్త్రీ నెలకు రూ. 60 వేలిచ్చినా దొరకడం లేదని సీఎం అన్నారు. నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించి ఏటా 20 వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు కోర్సు చివరి ఏడాదిన్నరలో ప్రాక్టికల్స్ శిక్షణ, ఇంటర్న్‌షిప్ ఇప్పించనున్నట్లు చెప్పారు.

**డ్రగ్స్ నుంచి క్రీడలకు మళ్లింపు...**

తెలంగాణ కోసం పోరాడిన యువత నేడు మత్తుకు బానిసైందని.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, గంజాయి మహమ్మారి వ్యాపించిందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే యువతను క్రీడల వైపు మళ్లించి 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి బంగారు పతకాలు సాధించాలనే ఆలోచనతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# లక్ష కోట్ల అవినీతికి మూసీ స్కెచ్

హైదరాబాద్, అక్టోబరు 9 : మూసీ సుందరీకరణ పేరుతో 1.50 లక్షల కోట్లలో లక్ష కోట్ల సొమ్మును రాహుల్, రేవంత్‌రెడ్డి పంచుకునేందుకు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల్లో కమీషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగ వాతావరణమే లేదని, కేసీఆర్ సీఎంగా ఉండి ఉంటే చీరలు, రైతుల ఖాతాల్లో డబ్బులు పడేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ అరాచకాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ హామీల పేరుతో చేసిన మోసాలను చూసి హర్యానా ప్రజలను ఆ పార్టీకి బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యూపీలో సీఎం బుల్డోజర్‌రాజ్‌ను నడిపిస్తున్నాడని గతంలో అనుకున్నామని, ఇప్పుడు తెలంగాణలో కూడా బుల్డోజర్ సంస్కృతి తీసుకొచ్చారని చెప్పారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పది నెలల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయని విమర్శించారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం రోజునే రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని రేవంత్, రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించారని, మరో డిసెంబర్ 9 రాబోతున్నా ఇప్పటికీ రుణమాఫీ పూర్తి కాలేదని చెప్పారు. రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు.

**లక్ష కోట్ల అవినీతి..**

మహిళలకు రూ.2500 ఇస్తామన్నారని, 1.67 కోట్ల మంది మహిళలు రూ.2500 కోసం వేచి చూస్తున్నారని కేటీఆర్ తెలిపారు. వృద్ధులకు రూ.4వేలు అన్నారని, ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నారని, ఒకరికైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. ఉన్న రైతుబంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదని, కల్యాణలక్ష్మి పేరుతో తులం బంగారమిస్తా అన్నాడని, తులం ఇనుము కూడా ఇవ్వడంటూ ఎద్దేవా చేశారు. 420 హామీల గురించి అడిగితే సమాధానం చెప్పడం లేదని, మూసీ కోసం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తానంటున్నాడని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరిట లక్షకోట్లకు ఎసరు పెట్టారని, అందులో సగం రాహుల్ గాంధీ, వాళ్ల బావ, మిగిలిన సగం రేవంత్‌రెడ్డి పంచుకోవాలని ప్లాన్ వేశారని ఆరోపించారు. హామీలు, పథకాలపై ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**రాహుల్ బుద్ధి తెచ్చుకోవాలి**

కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో మోసం చేశారని, హర్యానాలో ఏడు గ్యారెంటీలంటూ మోసం చేయబోయారని, కాంగ్రెస్ మోసాలను గుర్తించి అక్కడి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. హామీలు నెరవేర్చకుంటే ఇక్కడి ప్రజలు కూడా గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

**కేసీఆర్ సీఎంగా లేరన్న బాధ..**

రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఇప్పుడు కేసీఆర్ సీఎంగా లేరన్న బాధలో ఉన్నారని, పేదల కోసం కేసీఆర్ అన్నీ చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఉన్నంత వరకు ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సెక్యులర్ వైఖరినే కొనసాగిస్తామని, మనిషిని మ నిషిగా చూస్తూ భవిష్యత్తులోనూ ఇదే తరహా రాజకీయం చేస్తామని స్పష్టంచేశారు. మోదీ తమ ను బెదిరించేందుకు తన చెల్లిని జైల్లో పెట్టించినా తాము తలవంచలేదని, ఆయనతో పోరాటం చేశామని, అదే స్ఫూర్తితో కాంగ్రెస్‌తోనూ పోరాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు.

**రాష్ట్రంలో భయానక వాతావరణం**


రాష్ట్ర ప్రజలందరికీ కేటీఆర్ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే రైతుల ఖాతాల్లోకి టింగ్‌టింగ్‌మని డబ్బులు, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందేవి అని గుర్తుచేశారు. ఈ సారి బతుకమ్మ బతుకమ్మలా దసరా దసరాలా లేదని, రాష్ట్రంలో పండుగ జరుపుకొనే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారని వాపోయారు. ఆడబిడ్డలు బతుకమ్మ అడుకుంటామంటే డీజేలను కూడా బంద్‌పెట్టారని మండిపడ్డారు. మంగళవారం వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్‌ను చూసేందుకు వెళ్తే ఇండ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని అక్కడివాళ్లు తరమికొట్టారని, రేవంత్‌రెడ్డి వచ్చాక రాష్ట్రంలో పరిస్థితి ఇలా తయారైందంటూ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**సొంత నియోజకవర్గ ప్రజలను ఒప్పించు..**

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో రైతులు, మహిళలు, పేదలు తమ భూములను ప్రభుత్వం అక్రమంగా గుంజుకుంటున్నదని ఆవేదనతో అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కోరారని, ఆయన పాదయాత్ర చేస్తే రేవంత్‌రెడ్డి సూచన మేరకు దుర్మార్గంగా, అరాచకంగా, అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అకడ రైతుల మీద లాఠీచార్జీ చేశారని చెప్పారు. 'నీ సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే ప్రజలను ఒప్పించ చేతకాని నీవు రాష్ట్రాన్ని ఎట్ల నడిపిస్తవ్?, నిన్ను ప్రజలు ఎట్లా నమ్ముతరు?' అంటూ కేటీఆర్ నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యేవైతే రైతులను ఒప్పించి మెప్పించి, వారి భయాలు, అనుమానాలను నివృత్తి చేసి భూములను తీసుకోవాలని సూచించారు. తమ పార్టీ నేత పట్నం నరేందర్‌రెడ్డి సహా బీఆర్ఎస్ కార్యకర్తలను, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలుష్య కారక పరిశ్రమ ఏది పెట్టినా ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, టీ రాజయ్య, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, గువ్వల బాలరాజు, పీ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పీ కార్తీక్‌రెడ్డి, గజ్జెల నగేశ్, దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు పాల్గొన్నారు.

# 'మూసీ' ప్రజల జీవనప్రమాణాలు పెంచుతాం

## మూసీ రివర్ ఫ్రంట్ - పునరావాసంపై అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష



హైదరాబాద్: మురుగునీటితో నిండిన మూసీని బాగు చేస్తున్నట్టే.. పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజల జీవితాలను బాగు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దోమలు, ఈగలు, దుర్గంధంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజలను గత ప్రభుత్వం మాదిరి గాలికి వదిలేయబోమని, వారి జీవన ప్రమాణాలు మారుస్తామన్నారు. అక్కడ నివసించే ప్రజల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బస్తీల్లో ఉండే పెద్ద మనుషులు, రాజకీయపక్షాల నాయకులు, సామాజిక నాయకుల సలహాలు, సూచనలు కూడా వింటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు మణిహారంగా మూసీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో మూసీ రివర్ ఫ్రంట్ రిహాబిలిటేషన్‌పై పురపాలక శాఖ ఉన్నతాధికారులు, హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలు, అభివృద్ధి విజన్‌ను మూసీ పరీవాహక ప్రాంతవాసులకు వివరించా లని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూసీలో నివాసముంటున్న వారికి పట్టాలు ఉన్నా. లేకున్నా వారంతా తెలంగాణ బిడ్డలేనని వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మూసీకి దగ్గరున్న ప్రభుత్వ భూముల్లోనే వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి మూసీ నిర్వాసితుల పిల్లలకు మెరుగైన విద్య అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళాసభ్యులకు వడ్డీ లేని రుణాలు, వ్యాపారం చేసుకోవడానికి ఒక అధ్యయన బృందం ఏర్పాటు చేసి సహాయ, సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని వారికి చెప్పాలన్నారు. ప్రజలకు మేలు జరిగే సూచనలు ఇస్తే అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణభాస్కర్ ఉన్నారు.

**ఆదాయం పెంచే ప్రణాళికలతో రండి**

ధరలు పెంచకుండా, రాష్ట్ర ఖజానా ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆదాయం పెంపునకు నిర్దిష్ట ప్రణాళికతో రావాలన్నారు. లొసుగులను అరికడుతూ ఆదాయం పెంచేందుకు వాణిజ్య పన్నుల కమిషనర్, జాయింట్ కమిషనర్ ఆయా విభాగాల అధిపతులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మద్యం దుకాణాల్లో గరిష్ఠ ధర కంటే ఎక్కువ రేట్లతో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసేందుకు ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా, పనుల ఎగవేతను కట్టడి చేయడానికి వాణిజ్య పన్నులు, రవాణా అధికారులు సమావేశమై ఓ నివేదిక రూపొందించాలని తెలిపారు.

నిర్మాణాలు పూర్తయిన రాజీవ్ స్వగృహ, గృహ నిర్మాణ శాఖ పరిధిలోని ఇళ్ల విక్రయాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరాలంటే ఏం చేయాలో సీనియర్ అధికారులు ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, వికాస్‌రాజ్, వాణిజ్య పన్నుల ముఖ్య కార్యదర్శి రిజ్వీ, గనుల శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారి సరస్వతి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రంలో పవిత్రమైన రోజు చిన్నారి లక్ష్మీ తనిక్షకు అక్షరాభ్యాసం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీనివాస కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా బుధవారం 9వ తారీకు రోజు అమ్మవారు సరస్వతి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం పవిత్రమైన రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి రాసాల మహేష్ కుమార్– హిందూజా కుమార్తె లక్ష్మి తనిక్ష కు అక్షరాభ్యాసం నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో చిన్నారి లక్ష్మి తనిక్ష తల్లితండ్రులను పెద్దలను గౌరవిస్తూ విజ్ఞానాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలతో ఉన్నత చదువులు చదవాలని పురోహితులు ఆశీర్వాదం ఇచ్చారు ఈ అక్షరాభ్యాసం కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అశోక్ ,నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రతన్ టాటా అస్తమయం

సేవలకు గాను రతన్ టాటాను భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించింది. రతన్ టాటా వితరణశీలిగా పేరుగాంచారు. తన సంపదలో దాదాపు 65 శాతం భాగాన్ని వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలకు విరాళంగా ఇచ్చారు. పలు స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు.

**రతన్ టాటా.. రతనాల మాట..**

'జీవితంలో విజయం సాధించాలంటే ఒడిదొడుకులు ఉండటం చాలా ముఖ్యం. ఈసీజీలో సరళ రేఖ ఉన్నదంటే ప్రాణం లేదనే అర్థం' కేవలం భౌతిక విషయాలతోనే జీవితం ముడిపడిలేదని ప్రతివాళ్లూ ఎప్పుడో ఒకప్పుడు గ్రహిస్తారు. మనం ప్రేమించే వారిని ఆనందంగా ఉంచడంలోనే మన సంతోషమూ ఉంది. తన కోసం పని చేస్తున్న వారి మేలు కోరే వాడే ఉత్తమ నాయకుడు వృత్తిని – జీవితాన్ని సమతులం చేయడంపై నాకు నమ్మకంలేదు. వృత్తిని –జీవితాన్ని మమేకం చేయాలి. మీ వృత్తిని, జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలి. ఏ ఇబ్బందినీ స్వీకరించకపోవడమే పెద్ద ప్రమాదం. అతి వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో ఏ సవాల్‌నూ స్వీకరించ లేకపోతే అపజయం తప్పదు. ఎన్ని కష్టాలనైనా పట్టుదలతో ఎదుర్కోండి. అవే మీ విజయానికి పునాది రాళ్లు

# సన్నబియ్యం 67% ఇవ్వలేం!

క్వింటాలుకు రూ.2.40 చొప్పున ప్రతి సీజన్‌లో రెండు నెలలకు కస్టోడియన్ చార్జీలు, బియ్యం రవాణా, బ్లెండింగ్ చార్జీలు చెల్లించాలని కోరారు. ధాన్యం మిల్లింగ్ చేసినందుకుగాను మిల్లర్‌కు క్వింటాలుకు ముడి బియ్యానికి రూ.10, బాయిల్డ్ రైస్‌కు రూ.20 చొప్పున చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల భవన్‌లో రైస్‌మిల్లర్లతో సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కన్వీనర్ డీఎస్ చౌహాన్ పాల్గొన్న ఈ భేటీలో మిల్లర్లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. రైస్‌మిల్లర్లు తిరిగి ఇచ్చే గోనెసంచులను కార్పొరేషన్ తీసుకోవాలని, వీటిపై మార్కెట్ రేటు చెల్లించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యం సేకరిస్తున్నారని, తద్వారా డ్యామేజీ, డిస్కలర్, ఇమ్మెచ్యూర్, గ్రైన్స్ అధిక నూకలు వచ్చి ఔట్ టర్న్ దెబ్బతింటుందని తెలిపారు. మార్కెట్ కమిటీ గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తే.. అద్దె మాఫీ చేయాలని, కార్పొరేషన్ నిల్వచేసే ధాన్యానికి స్టాక్ ఇన్సూరెన్స్ చేయాలని రైస్‌మిల్లర్లు సూచించారు. రాష్ట్రంలో 2 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్ చేయగలిగిన సామర్థ్యం ఉందని, దీనికి అనుగుణంగా గోదాములు, అనుబంధ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. 95 శాతం రైస్‌మిల్లర్లు పీడీఎస్ వ్యవస్థలో భాగస్వాములుగా ఉన్నారని, ప్రభుత్వం కూడా మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సన్నధాన్యం సేకరణ 17% తేమతో సాధ్యం కాదని, 14% తేమతో ప్రొక్యూర్‌మెంట్ చేయాలని కోరారు. రైతులకు క్వింటాలుకు రూ.500 ప్రోత్సాహకం ఇచ్చినట్లుగానే.. ఔట్ టర్న్ తక్కువ వస్తున్న నేపథ్యంలో మిల్లర్లకు కూడా క్వింటాలుకు రూ.300 ప్రోత్సాహకం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2025 మార్చిలోగా సన్నబియ్యం సేకరణ పూర్తిచేయాలన్నారు. ప్రతి మిల్లర్‌కు తన సామర్థ్యం మేరకే ధాన్యం ఇచ్చి.. మిగిలిన ధాన్యాన్ని కార్పొరేషన్ గోదాముల్లో నిల్వచేసుకొని ధాన్యం సేకరణ ముగిసిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని సూచించారు. విద్యుత్ చార్జీలు, స్పేర్ పార్టులు, నిర్వహణ ఖర్చులు, డీజిల్ రేట్లు పెరుగుతూఉన్నాయని మిల్లర్లు ఆందోళన వ్యక్తంచేశారు. రైస్‌మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. ప్రొక్యూర్‌మెంట్ సమస్యలపై అధ్యయనం చేసి మంత్రివర్గం పలు సిఫారసులను ఆమోదం కోసం సీఎం రేవంత్‌కి అందజేస్తుందని తెలిపారు.



## మహేశ్వరం నియోజకవర్గానికి మెట్రో సేవలు విస్తరించాలి

### – హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎంపీ కెవిఆర్, అందెల

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9:....హైదరాబాద్ కు మణిహారంగా నిలుస్తూ... మహానగర ప్రజలకు సేవలందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఫేస్ 2 లో కారిడార్ 4 లో మార్పులు చేసి మహేశ్వరం నియోజకవర్గానికి మెట్రో సేవలు విస్తరించాలని కోరుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి మెట్రో ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కారిడార్ ఫోర్ లో స్వల్ప మార్పులు చేసినట్లయితే ఎల్బీనగర్ నుండి ఎయిర్పోర్ట్ కు మధ్యన దూరం చాలా వరకు తగ్గుతుందని ఈ మార్గంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జలపల్లి జల్ పల్లి మున్సిపాలిటీ, మహేశ్వరం మండల్, కందుకూరు మండలంలోని ప్రజలందరికీ మెట్రో రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి గారిని కూడ కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



## అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.మల్లేశంతో సమావేశమైన గోపి రజక

### - ఎస్సీ, ఎస్టీ,బీసీ నాయకులతో సుదీర్ఘంగా చర్చించిన గోపి రజక

వికారాబాద్, అక్టోబర్09(వార్త మిర్రర్): వికారాబాద్ జిల్లా కోడంగల్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో అంబెద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం , రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగల కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాలే సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ప్రభాకర్ ,లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య మరియు అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు. రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మరియు గోపి రజక సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల్లో ముఖ్యంగా నేటి రాజకీయాలు అనుసరించాల్సిన వ్యూహాలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీల రాజకీయ భవిష్యత్తు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా రజకులు సమావేశంలో ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఎస్సీ జాబితాలో చేర్చుట తదితర అంశాలు చర్చకు రావడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్ బాబు,డివియంసి సభ్యులు దస్తప్ప, నాగారం వెంకటేష్, కుప్పగిరి సాయిలు, అంబేద్కర్ సంఘం అశోక్, చిన్నుల మైలారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబం నుండి ఉపాధ్యాయ ఉద్యోగం

నవాబ్ పేట్ అక్టోబర్ 09(వార్త మిర్రర్)



నవాబ్ పేట మండల పరిధిలోని ముభారక్ పుర్ గ్రామానికి చెందిన జామ విష్ణు జామ జేయయ్యా అనే వ్యక్తి మొన్న వచ్చిన డి ఎస్ సి ఫలితాల్లో ఎస్ జి టి ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం పట్ల తల్లి దండ్రులు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి ఉద్యోగం సాధించినందుకు అందరూ అతని విజయానికి హర్షభావం వ్యక్తం చేశారు.... నిరుపేద కుటుంబం నుండి ఉన్నత శిఖరాలకు ఎదగడం ఎలా అని అందరికీ ఆదర్శంగా నిలిచాడు ఈ విజయం పట్ల అతను మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత స్ఫూర్తి నుండి చాలా విషయాలు నేర్చుకుని జీవితంలో విజయం సాధించాను అని చెప్పాడు.. నా యీ ప్రయాణంలో నాకు ఎల్లప్పుడూ తోడుగా ఉన్న నా తల్లదండ్రులకు నా పాదాభివందనాలు అని అన్నారు..



## నాణ్యత ప్రమాణాలతో ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలి..బానోతు సుజాత నాయక్

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9 :....హసనాపురం డివిజన్ పరిధిలోని ద్వారకాతిరుమల కాలనీ నుండి రెడ్డి కాలనీ వరకు జరుగుతున్న పనుల ను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ త్వరగా పూర్తి చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. డివిజన్ పరిధిలోని ద్వారకాతిరుమల కాలనీ నుండి పిఎన్ఆర్ కాలనీ మీదుగా రెడ్డి కాలనీ వరకు జరుగుతున్న ట్రంకులైన్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు కాలనీల వాసులతో కలిసి పరిశీలించారు. గత పది రోజుల క్రితం పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పనులు ముమ్మరంగా చేసే విధంగా అధికారులను ఆదేశించడంతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇట్టి పనులు పూర్తయితే ఆయా కాలనీల వాసులకు వరదనీటి సమస్య ముంపు సమస్య ఉండదన్నారు. వర్షం వస్తే వివిధ కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆ విషయాన్ని తెలుసుకొని ద్వారక నగర్ కాలనీ నుండి పిఎన్ఆర్ కాలనీ రెడ్డి కాలనీ వరకు ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఏ కాలనీలో సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గతంలో మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ను ఆదేశించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ మల్లికార్జున్ గౌడ్ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

# అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

### పాదయాత్రకు అడ్డంకులు ఎందుకు

### నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామిక చర్య...

### అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ శ్రేణులను వెంటనే విడుదల చేయాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్.



రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9 :....కొడంగల్ నియోజకవర్గములో ఫార్మా కంపెనీల పేరుతో రైతుల భూములను లాక్కోవటాన్ని నిరసిస్తూ శాంతియుతంగా పాదయాత్ర చేసి నిరసన తెలపాలని సిద్ధం అయినా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టును మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ఇనుప కంచెలు తొలిగించామని,ధర్నా చౌక్ తెరిచామని ఒక వైపు చెబుతూ,మరోవైపు ప్రజాస్వా మ్యయుతంగా,శాంతియుతంగా పాదయాత్ర చేపడితే ఎందుకు అడ్డుకుంటుందని ప్రశ్నించారు. ఇలాంటి నిర్బంధాలు గతంలో ఎన్నడూ చూడలేదని,గ్రామం నుండి మొదలు కొని నగరం వరకు వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేయటం జరిగిందని వారందరినీ వెంటనే విడుదల చేయాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని,ఫార్మా సిటీ కోసం ఇప్పటికే సిద్దంగా ఉన్న భూములను వదిలిపెట్టి కొడంగల్ పరిధిలోని 5 గ్రామాల్లోని 3 వేల ఎకరాల భూమి సేకరించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని,వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీ ఇంటికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేశ లడ్డూ

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9:....బుధవారం ఉదయం భారత ప్రధాని నరేంద్ర మోడీ లోక కళ్యాణ్ మార్గ్ మార్గము నివాసంలోకి ప్రవేశించడం జరిగినది నరేంద్ర మోడీ ఆ లడ్డును ఎంతో గౌరవం తో భక్తితో అందుకొని ఆ గణేశ మహారాజ్ కి మొక్కి ఈ లడ్డును నా జన్మదినం రోజు నాకోసం పేద ప్రజలకు , దేవాలయాలకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలు విరాళంగా డొనేషన్ గా ఇచ్చి దేవాలయాల కోసం ధర్మం కోసం పేద ప్రజల కోసం అభివృద్ధికై చెల్లించి తెచ్చినందుకు లడ్డూ విజేత కోలన్ శంకర్ రెడ్డి బృందాన్ని అభినందించడం జరిగినది ఈ లడ్డు పవిత్రత నాకు తెలుసు విన్నాను ఈరోజు చూస్తున్నాను భవిష్యత్తులో బాలాపూర్ లడ్డు జాతీయం కావాలని దేశవ్యాప్త ప్రజలు ఉత్తర, దక్షిణ తూర్పు పడమరని తారతమ్యం లేకుండా ప్రజలంతా స్వాగతించాలని విశ్వసించాలని కోరుకుంటున్నాను దీంతో ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని నేను కోరుకుంటున్నాను ఈ విషయం ద్వారా అందరికీ నేను తెలుగు ప్రాంత ప్రజలకు దక్షిణ భారత ప్రజలకు తెలంగాణ ప్రజలకు నేను ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అనడం జరిగినది ఈ ప్రసాదాన్ని తన పేరు మీద పార్టీ అగ్ర నాయకులు అమిత్ షా, నడ్డాలకు కు. కూడా అందించాలని వారు కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో లడ్డు విజేత బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి గాజుల మధు రవి నాయక్ చవ్వా శ్రవణ్ డి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు





## కాంగ్రెస్ ప్రభుత్వంలో బి ఆర్ ఎస్ నాయకుల అరెస్టుల పరంపర

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9 :....ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బుధవారం పట్నం నరేందర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు సంగీభావం తెలపడానికి వెళ్లే ప్రయత్నం చేసినా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ని మరియు నాయకుడు సిద్దాల భరత్ ను హౌస్ అరెస్ట్ చేసిన మీర్పేట్ పోలీసులు.. ఈ సందర్భంగా కామేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయడం చేతకాక పోలీసుల సహాయంతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అనచివేయలనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకంఅని అన్నారు



## ఘనంగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్, 9 అక్టోబర్ వనస్థలిపురం, సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, సువర్ణ పుష్పార్చన , ఉత్సాహమూర్తులకు అభిషేకం, తిరువీధి ఉత్సవం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పుర వీధులలో గజ వాహనంపై స్వామి వారి తిరు వీధి ఉత్సాహం, ప్రవచనాకర్త డాక్టర్ దూళిపాక మహాదేవమని చే ప్రవచనాలు, వేద పండితుల తో వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ లు జగదీష్ కుమార్, బీవీ పాపారావు, కే. సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, సహ కోశాధికారి రామలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పి.శ్యామల, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సాంబ శివరావు, కార్యవర్గ సభ్యులు పి. సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు,అశోక్ కుమార్, సలహాదారులు యు. సూర్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ, ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఏం. జయ సూర్య, యు అనూప్ కుమార్ ల పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లను చేశారు.



## మృతి చెందిన వారి కుటుంబాలకి ఆర్థిక సహాయం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తి.కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కానుగు బావి చేరుకొని బిచ్చి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ"5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అనంతరం మండలంలోని రావిచెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ"5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు రైతు సమితి సభ్యులు నరసింహ డైరెక్టర్ లాయక్ అలీ మాజీ వార్డు సభ్యులు భీమన్ లక్ష్మణ్ నాయకులు లక్ పతి శ్రీను రాజు బిచ్చియ్య టిక్ లాల్ కిషన్ చందర్ కోటియ్య పాండు సేవ్య లక్ష్మణ్ రవి గోపి శంకర్ జె డిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ నర్సింగ్ జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్.

కల్వకుర్తి అక్టోబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన రాత్లవత్ హనుమంతు నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్నీ తండాకు చెందిన ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యుల ద్వారా తెలుసుకున్న వెంటనే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్పందించి తమ ట్రస్టు ద్వారా మృతుడి కుటుంబానికి రూ"3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు, మండల బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, మండల తాజా మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్మొద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, తర్నికల్ తండా తాజా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ తండా అధ్యక్షుడు గుండ్య నాయక్,రవి నాయక్, శ్రీను నాయక్, రామ్ లాల్ , భాస్కర్ నాయక్,గోపి నాయక్,వెంకటేష్,శంకర్ నాయక్ పాల్గొన్నారు.



# బీజేపీ సభ్యత్వ నమోదుపై సమీక్ష

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 9 : తుక్కుగూడా మున్సిపాలిటీలో బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీ బి. పాపయ్య గౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి తుక్కుగూడ %హాచీ% హొటల్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్బంగా పాపయ్య గౌడ్ మాట్లాడుతు మున్సిపాలిటీలో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలనీ సమాజంలోని అన్ని సామజిక వర్గాలను బీజేపీలోనికి తీసుకొని రావాలని, 18 సం. లు నిండిన యువతీ యువకులకు కూడా సభ్యత్వం ఇవ్వాలని, మహిళలను కూడా అధిక సంఖ్యలో పార్టీలోకి తీసుకోవాలని అన్నారు. ఈ సందర్బంగా తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ హేమలత రాజు గౌడ్ ని పాపయ్య గౌడ్ శాలువాతో సన్మానించారు మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, తుక్కుగూడ మునిసిపల్ కౌన్సిలర్ రాజమోని రాజు, కటికల ఆంజనేయులు, తలారీ శ్రీనివాస్,బీజేపీ యువ మోర్చా నాయకులు జె మాధవ రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణా గౌడ్,బిజెవైఎం మునిసిపల్ అధ్యక్షులు ,బి రాకేష్ గౌడ్,, దళిత మోర్చా మున్సిపాలిటీ అధ్యక్షులు నార్లకంటి బాలరాజ్, ఎడ్ల శ్రీశైలం, నార్లకంటి శ్రీకాంత్, మల్లెపు నర్సింగ్ రావు, తలారి దయానంద్, చిలుక కృష్ణా, విజయ్,శాపురం ప్రశాంత్, యాదయ్య, కె.ప్రశాంత్ లు పాల్గొన్నారు.



# సరస్వతిదేవి పూజలో లక్ష్మారెడ్డి.
# జల్ పల్లి మున్సిపాలిటీలో కిచ్చెన్న పర్యటన

వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 9 : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జల్ పల్లి మున్సిపాలిటీలో పర్యటించారు. జల్ పల్లి, శ్రీరామ్ కాలనీల్లో దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ నగరంలో చెరువులు కాపాడి భవిష్యత్ తరాలకు భూగర్భజలాల కొరత లేకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని గుర్తు చేశారు. హైడ్రా విషయంలో రాద్ధాంతం, విపక్షాల దుర్బుద్ధికి.. జ్ఞానోదయం కలిగించి సద్బుద్ధిని ఇవ్వాలని సరస్వతి మాతను కేఎల్ఆర్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ గ్రంథాలయం ఛైర్మన్ కప్పటి పాండురంగారెడ్డి, కౌన్సెలర్ బుడమల యాదగిరి, కొండల్ యాదవ్, లక్ష్మీనారాయణ, జహంగీర్, యుసుఫ్ ఖాద్రీ, రవి కుమార్, నవీన్ గౌడ్, శ్రీను, అరుణ్ సాగర్, భూపాల్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, పుట్టగళ్ల జగన్, మదన్ పాల్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

కల్వకుర్తి అక్టోబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:–కళ్యాణ లక్ష్మి,సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు వరం లాంటిది అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 300 చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కులు మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేసిందని ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ప్రక్రియ పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైందని పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకు దోహదం చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు బాలాజీ సింగ్,వెల్దండ మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,జిల్లేల మాజీ సర్పంచ్ రాములు,మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఫుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉప అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కల్వకుర్తి కౌన్సిలర్లు మరియు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధపూజ

## - నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 9, వార్త మిర్రర్, ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు.ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి టి.సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూపర్ 8కు చేరుకున్న బయ్యారం పోలీస్ టీం

## -మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఎస్సై రాజ్ కుమార్.

పినపాక,అక్టోబర్ 9, వార్త మిర్రర్, గోపాలరావుపేట గ్రామంలో జరుగుతున్న దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ 2లో బుధవారం రెండవ స్టేజ్ మ్యాచ్లో ఏడూళ్ల బయ్యారం పోలీస్ టీం రంగాపూర్ టీం మధ్య పోటి జరిగింది.ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన బయ్యారం పోలీస్ వారు ఓపెనర్ గా వచ్చిన సత్తిపండు 30 పరుగులతో మంచి ఆరంబాన్ని ఇచ్చారు.దింతో నిర్ణీత 8 ఓవర్లలో 63పరుగులు సాధించారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన రంగాపూర్ టీం కు పవర్ ప్లే లో రెండు ఓవర్ల బౌలింగ్ చేసిన ఎస్సై రాజ్ కుమార్ బంతికి పని చెప్పడంతో ముఖ్యమైన రెండు వికెట్స్ రంగాపురం వారు కోల్పోయారు.దింతో ఆ టీం కు కోలుకోలేని దెబ్బ తగిలింది. చివరి వరకు పోరాడి పరాజయం పాలైన రంగాపురం టీం ప్రేక్షకుల మనసులను గెలిచారు. తొలి రెండు వికెట్స్ తీసిన బయ్యారం పోలీస్ టీం రథ సారథి ఎస్సై రాజ్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకు న్నారు.ఈ అవార్డు ను పినపాక సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్ర బాబు ,గ్రామస్తులు బొలిశెట్టి ప్రభాకర్ చేతులమీదుగా అందించడం జరిగింది.ఈ సందర్బంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలను వీక్షించడానికి వచ్చిన క్రీడాకారులకు అభిమానులకు



సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.వివిధ రకాల పువ్వుల కోసం అనేక రకాల ప్రయత్నం చేస్తారని చెరువులలో కుంటల్లో దిగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా సద్దుల బతుకమ్మ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ని కలిసిన శంకరపల్లి మండలం బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య.

శంకర్పల్లి, అక్టోబర్ 09 (వార్త మిర్రర్) హరియన రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి , హనుమాన్ దీక్ష చేపట్టిన , శ్రీ బండి సంజయ్ కుమార్ ని, శంకర్పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య కలిసి ఘనంగా సన్మానించాడు. అతను మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మూడవసారి అధికారాన్ని చేపట్టినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మూడవసారి అధికారాన్ని చేపట్టిన ఐదవ రాష్ట్రంగా హర్యానా గుర్తింపు పొందినదని పేర్కొన్నాడు. మధ్యప్రదేశ్, గుజరాత్, చతిస్గడ్, గోవా సరసన హర్యానా చేరిందని కొనియాడాడు. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా బిజెపి అధికారాన్ని, అన్ని రాష్ట్రాలలో చేపడుతుందని పేర్కొన్నాడు. దేశ అభివృద్ధి తమ ధ్యేయం అని ముందుకు నడిపించేది బిజెపి పార్టీ అని తెలిపారు. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్లో బిజెపి చాలా పుంజుకున్నదని తెలిపాడు. 370 ఆర్టికల్, జమ్ము కాశ్మీర్ కి ప్రత్యేక రాష్ట్ర హెూదా ఇవ్వడం జరిగిందని కొనియాడాడు. కాశ్మీర్ పండిట్లకు తిరిగి స్థిర నివాసం ఏర్పరిచి పునర్జీవం కల్పించారని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక దిక్సూచిగా కొనసాగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితిలో భారతదేశం ఒక శాశ్వత సభ్య దేశంగా చేరడం శుభసూచికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండమీది వెంకటయ్య, టిఎస్జీవోఎస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రైతు బజార్ హుడా పార్కులో ఘనంగా అమ్మవారి 35 వ నవరాత్రి వార్షికోత్సవ ఉత్సవాలు

ఎల్బీనగర్, 9 అక్టోబర్ వనస్థలిపురం రైతు బజార్ వెనకాల ఉన్న హుడా పార్కు లో దుర్గస్థలి ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 35 వ వార్షిక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు బుద్దోలు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు.బుధవారం మూల నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సామూహిక పుష్పార్చన,శుక్రవారంసాయంత్రం దీపాల పూజ,బతుకమ్మ పండుగ ఘనంగా జరుపబడునని అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని అధ్యక్షులు బుద్దోలు అర్జున్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విష్ణు, బిక్షపతి, మహేష్ గౌడ్, నరేందర్ గౌడ్, శంకర్, కొంగరి అంజన్ కుమార్, కిరణ్, బోరం కృష్ణ, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల నగర్ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో కాంగ్రెస్ నాయకులు

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9 :....మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 26వ డివిజన్ తిరుమల నగర్ లో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, వీర కర్ణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, పుల్లారెడ్డి, నడింపల్లి వెంకటేష్ గౌడ్, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ సంఘం అసోసియేషన్ దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న..అర్కల కామేష్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ దాసరినారాయణ కాలనీ,శ్రీ కృష్ణ సంఘం అసోసియేషన్,ఆధ్వర్యంలో శరన్నవరాత్రి దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిదాల భరత్ గోపియాదవ్,రాజు.తదితరులు పాల్గొన్నారు



# హెూప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్స్ అందించిన ములుగు జిల్లా SP డాక్టర్ శబరిష్

ఏటూరునాగారం, అక్టోబర్ 9, వార్త మిర్రర్, గత అయిదు రోజులుగా పర్యావరణ పరిరక్షణ అవగాహన పై నిర్వహిస్తున్న %హూ% క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈ రోజు ములుగు జిల్లా పోలీస్ మరియు ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ తో ఛారిటీ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా పోలీస్ వారు విజయం సాధించారు. ములుగు జిల్లా పోలీస్ తరుపున ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్స్ జిల్లా ఎస్ పి డాక్టర్ శబరీష్ పంపిణి చేయటం జరిగింది. ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య హెూప్ సంస్థ కార్యక్రమాలకు 20,000/- రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలభారిన పడకుండా ఉండడానికి క్రిడాలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. హెూప్ సంస్థ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయి అని మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా శబరీష్ ,ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దనసరి సూర్య ,జిల్లా పోలీస్ అధికారులు ,హెూప్ స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు




# ఉపాధ్యాయ నియామకాలతో ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 9:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డిఎస్సి - 2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిచే నియామకపత్రాల ప్రధాన కార్యక్రమానికి వెళుతున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుండి బయలుదేరిన బస్సులకు జెండా ఊపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మిర్యాలగూడ, దామరచర్ల, మండల విద్యాధికారులు బాలు, బాలాజీనాయక్, వెంకన్న, ఆర్ రవి , కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

కందుకూరు ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 9 :అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్య%శీ% వాహనాన్ని పట్టుకున్న ఘటన కందుకూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. కందుకూర్ సిఐ సీతారం తెల్పిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం, ముద్విన్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహాంగీర్ %యా/శీ% బాబర్ మరియు ఎక్వాయిపల్లీ గ్రామానికి చెందినా పాండు అను ఇద్దరు గత కొన్ని రోజుల క్రిందట కడ్తాల్ మరియు కందుకూర్ మండల పరిధిలోని గ్రామాలలో తిరిగి ప్రజల వద్ద ప్రభుత్వం సప్లయి చేసే రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈరోజు మధ్యాహ్న సమయములో జహంగీర్ యొక్క అశోక్ లెల్యాండ్ గల వాహనములో సుమారు 28 క్వింటాళ్ళ రేషన్ బియ్య%శీ% ను కొల్లపడకల్ గ్రామానికి చెందిన జగన్ మోహన్ అను వ్యక్తికి ఎక్కువ ధరకు అమ్ముటకు వెళుతుండగా కందుకూర్ పోలీసులు కొత్తగూడ గెట్ వద్ద వాహన తనిఖి చేస్తుండగా వాహనాన్ని ఆపి రేషన్ బియ్యాన్ని మరియు అట్టి వ్యక్తిని పోలిస్ స్టేషన్ కు తీసుకుని వచ్చినారు. ఇట్టి విషయమై కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెల్పినారు.



## సుష్మ సాయి నగర్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

### - ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రులలో భాగంగా ఈరోజు ఏడవ రోజు సరస్వతీ దేవిగా ప్రజలకు దర్శనం ఇస్తున్న దుర్గాదేవి అమ్మవారిని హయత్ నగర్ డివిజన్ సుష్మ సాయి నగర్ లో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, గత పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి. నా నియోజకవర్గంలోని ప్రజలందరినీ అష్ట ఐశ్వర్యాలతో, అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా దీవించు తల్లి అని ఎమ్మెల్యే దుర్గాదేవిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ నాయకులు గుత్తా లక్ష్మారెడ్డి, దీపావళి శ్రవణ్, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సునీల్ మరియు దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దేవీ నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మిక చింతన నెలకొంటుంది

వార్త మిర్రర్, మల్కాజ్ గిరి:

దేవీ నవరాత్రి ఉత్సవాల వలన ప్రజలలో ఆధ్యాత్మిక చింతన తో పాటు భక్తి భావం నెలకొంటుందని మల్కాజ్ గిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు పవన్ కుమార్, అనంత్ యాదవ్, కార్తీక్ పేర్కొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజ్ గిరి డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ లో కాలనీ వాసుడు శరత్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల వలన ప్రజలలో ఐకమత్యం పెంపొందుతుందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, శశి కుమార్, సందీప్, లక్ష్మణ్ యాదవ్,నాని యాదవ్ పాల్గొన్నారు.



## కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి

ఎల్బీనగర్, 9 అక్టోబర్ వనస్థలిపురం ప్రశాంత్ నగర్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా బుధవారం ఉదయం అమ్మవారి దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, చల్లా నరసింహా రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి భుజంగ రెడ్డి తో పాటు కాలని పెద్దలు పాల్గొన్నారు.

# పేదప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులకు దక్కే గౌరవం త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 9:- (వార్త మిర్రర్) సమాజంలో పేద ప్రజానీకం కోసం పనిచేసి పేద ప్రజల హక్కుల కోసం పోరాడి కడవరకు ఎర్రజెండా బిడ్డగా బతికినటువంటి కమ్యూనిస్టు బిడ్డలకు దక్కే గొప్ప గౌరవము వారిని స్మరించుకోవాలని అది ఒక కమ్యూనిస్టు బిడ్డలకే దక్కే గొప్ప గౌరవమని మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు బనావత్ దీప్లా నాయక్ సంతాప సభలో రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ దీప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల కోసం పోరాడారని ఐలాపురం గ్రామంలో భూమి పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. గత పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులందరి సమీకరించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి వారు కొనియాడారు. అటువంటి అమరవీరుల ఆశయ సాధన కోసం నేటితరం ఈ ప్రాంతంలో ఉన్న ప్రజానీకం మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ నీడలో కార్మికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల వారి కోసం పని చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశ రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీలో నిలబడి కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజలకు కోసం పనిచేసే వారికి ప్రతి సంవత్సరం



వాళ్ళు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకొని భవిష్యత్ తరాలకు తెలిపెందుకు సంతాప, వర్ధంతి సభలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి. సీనియర్ నాయకులు పి.రామ్మూర్తి, బధ్యానాయక్, హనుమానాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్, మాజి ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వేణుధర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ సహయ కార్యదర్శి శ్రీను, రఘు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎస్ టిఎస్ఏ ఆధ్వర్యంలో ఓయూలో మాదిగల నిరసన సంతకాల సేకరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 9.. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంగా కాన్షీరామ్ 18వ వర్ధంతి సందర్భంగా ఎస్ టిఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ ఆధ్వర్యంలో విద్యా ఉద్యోగ రంగాల్లో తక్షణమే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మాదిగల నిరసన సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ ముత్తయ్య ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కాసిం, ప్రొ.,ఇందిరా హాజరయ్యారు. ప్రొఫెసర్ కాసిం సంతకం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కమిటీలతో కాలయాపన చేయకుండా ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.రిటైర్డ్ ప్రొ,ముత్తయ్య మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందించడంలో కాన్షిరాం కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాట్లాడుతూ నా పరిశోధన మొత్తం కూడా రిజర్వేషన్ల మీద చేశానని రామచంద్ర రాజు, ఉషా మెహ్రా కమిషన్లకు తన పరిశోధనలు రిపోర్టర్ రూపంలో అందించానని ప్రస్తుత సుప్రీంకోర్టు తీర్పు అత్యుత్తమ తీర్పుగా ఉందని దీనిని వెంటనే ప్రభుత్వం అమలు చేసే విధంగా చొరవ చూపాలని కోరారు. ఎస్టీ ఎస్ ఎ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్ళ అజయ్ మాట్లాడుతూ గౌరవ సుప్రీం కోర్టు తీర్పు,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ప్రకటనను అనుసరిస్తూ ఎస్సీ



వర్గీకరణకు విద్య,ఉద్యోగాల భర్తీలో తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మనోహర్, డాక్టర్ వెంకటరత్నం, విద్యార్థి సంఘాల నాయకులు కంచర్ల బద్రి,(టియూయువి ) ఎస్ నాగేశ్వరరావు( పి డి ఎస్ యు)ఎల్ నాగరాజు ఎంఎస్ ఎఫ్, నెల్లిసత్య, హరినాథ్, మాతంగి ఓదెలు, నాగరాజు,,సుమంత్, శ్రీకాంత్ యాదవ్ బోరెల్లి సురేష్, నరేష్, సొంపంగి అఖిల్ ,శాంతి కుమార్జ్, ఉద్యోగులు, విద్యార్థి నాయకులు బాబురావు,మనోజ్, రుక్మత్ పాష,చరణ్,మదు,హరీష్,శివతదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ములుగు, అక్టోబర్ 9, వార్త మిర్రర్, బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రం లోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకోనే మహిళల పండుగనివచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా ఆటపాటలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎం పి ఓ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో కాలిన కొబ్బరి చెట్టు



మిర్యాలగూడ అక్టోబర్ 9:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పదవవార్డు అంబేద్కర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం రెండుచోట్ల ఇండ్ల ఆవరణలోని కొబ్బరి చెట్లపై బుధవారం పిడుగుపడింది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. పత్తి పురం యాకయ్య, మహంకాళి పేరెల్లి ల రెండు కొబ్బరి చెట్లు పిడుగుపాటుకు కాలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



## కేతావత్ మోతా నాయక్ మృతి బాధాకరం దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

చందంపేట అక్టోబర్ 09 వార్త మిర్రర్ :చందంపేట మండలం యపాలబాయి తండాకు చెందిన కేతావత్ మోతా నాయక్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం మోతా నాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... మోతా నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మోతా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ ఉమెందర్,రమావత్ తులిసిరామ్, కేతవత్ బుజ్జి, వద్త్య బాలు,బొడ్డుపల్లి కృష్ణ,శ్రీను, ఉన్నారు.



## సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన కిష్టంపేట దుర్గాదేవి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 9 శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామ భవాని సేన, దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిలిపిన దుర్గ దేవి అమ్మవారు ఏడవ రోజు సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, చిన్నారులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులు చే సరస్వతీ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పరమేశ్వర్, విక్రమ్, దీక్ష స్వాములు, దుర్గా ఉత్సవ కమిటీ, భవాని సేన సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి టీచర్ సాగర్ కాల్వలో గల్లంతు సంఘటనను చేదించిన పోలీసులు, భర్తనే కారకుడు

### - డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, అక్టోబర్ 9:- (వార్త మిర్రర్) భార్యను కాల్వలో పడేసి చంపి ప్రమాదవశాత్తూ మరణించినట్లు చిత్రీకరించిన భర్తను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములపల్లి ఈకెమండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి అనుష అంగన్వాడీ టీచర్ ను భర్త కెపేరబోయిన సైదులు ఆమెపై రోజు రోజుకు అనుమానం పెంచుకుని ఈ నెల5న కామేపల్లి అంగన్వాడి టీచర్స్ అదనపు బాధ్యతలు కెనిర్వహించి భర్త సైదులు వెంట తిరిగి రావువారిగూడెం వస్తూ రావులపెంట గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఆమెను కొట్టి నెట్టివేసి తన బైక్ ను కాల్వలో పడేసి బైక్ తో కాల్వలో తాను పడి పోయినట్టు చిత్రీకరించాడని, నమ్మించే ప్రయత్నం చేశాడని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పానుగోడు చెరువులో లభ్యమైందని ఆయన తెలిపారు. అనుమనంపై భర్త సైదులును విచారణ జరపగా అనుమానంతో భార్యను చంపి మరో పెళ్లి చేసుకుందామనే ఉద్దేశ్యంతో ఇలా చేశానని ఒప్పుకున్నాడని ఆయన తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి అతని నుండి ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి, మాఢ్గులపల్లి ఎస్ఐలు డి.వెంకటేశ్వర్లు, కృష్ణయ్యలను డిఎస్పీ అభినందించారు. నిందితుడిని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశించారు.



## రాయికల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 9 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సిబ్బంది, కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, బతుకమ్మను వివిధ పూలతో అలంకరించి బతుకమ్మ ను చేరి ఆటలాడారు. బతుకమ్మ విశిష్టతను తెలిపే పాటలకు సాంప్రదాయ బద్దంగా ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హమ్మద్ అబ్దుల్ ఖయ్యాం, పి ఆర్ఎఇ ప్రసాద్, ఎంపీఓ సుష్మా, ప్రవీణ్ చక్రవర్తి, ఏపిఓ దివ్య, సాంకేతిక సహాయకులు వీణ రాణి, విజయకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు వేణు, అమర్, కార్యాలయ సహాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎండ వేడి, ఉబ్బ తో వరి పంటలకు తెగుళ్లు

### సోకుతున్నాయి వెంటనే సస్యరక్షణ చర్యలు రైతులు

### తీసుకోవాలి డిఐఆర్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ చిన్నినాయక్

మిర్యాలగూడ, అక్టోబర్ 9:- (వార్త మిర్రర్)వరి పంటకు ఆశిస్తున్న తెగుళ్లను గమనించి వెంటనే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని డిఐఆర్ఆర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చిన్నినాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో వరిపంటకు సోకిన గోధుమ రంగు దోమను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వేడి, ఉబ్బ వల్ల తెగుళ్లు సోకుతున్నాయని నివారణోపాయాలు చేపట్టాలని రైతులను కోరారు. పొలాన్ని ఆరబెట్టాలని, వరి దుబ్బులు తడిచేలా పెగ్జిలాన్ 10 శాతం ఏకరాకు 94 మిల్లి గ్రాములు, మార్చి మార్చి పిచికారీ చేయాలని కోరారు. అదే విధంగా పొట్టకుళ్ళు, కాండం కుళ్లు, పాము పొడల నివారణకు మోక్షానోబోల్ 4 శాతం జినెబ్ 68 శాతం 500 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్? ఎఇఓలు షఫీ, రమేష్, శ్రీనివాసరావు, బాలునాయక్ లున్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అన్న వితరణ

### పుట్టినరోజు సందర్భంగా మార్కండేయ స్వామి దేవాలయంలో అన్నప్రసాదం

దేవరకొండ అక్టోబర్ 09 వార్త మిర్రర్ :

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా బుధవారం నాడు మోర శ్రీదేవి-రఘు ప్రసాద్ కూతురు తేజస్విని పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా చేసిన అశేష భక్తులకు అన్న ప్రసాద్ వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ దేవీ సవరాత్రులు మహిళలకు ప్రత్యేకమని ఆ అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు.సవరాత్రులలో మహాశక్తికి ప్రతీకగా భావించే దుర్గామాతను పూజిస్తారనీ దుర్గాదేవిని ఆరాధించడం ద్వారా మనిషి జీవితంలోని అన్ని దుఃఖాలు తొలగిపోతాయని, జీవితంలో సానుకూలత, బలం చేకూరుతుందని నమ్మకం అంటున్నానే ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు జగదీశ్వర్, కమిటీ సభ్యులు మస్న మణిదీప్, చేరుపల్లి ఎల్లయ్య, మస్నా గిరి, రావిరాల వీరయ్య, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, డిసి మోర శ్రీదేవి సెక్రెటరీ అలివేలు మంగ, డిసి పగిడిమర్రి శ్రీనివాసులు శిరం దాసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రిని

## మర్యాదపూర్వకగా కలిసిన భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 9

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున కరీనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణిప్రవీణ్. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారితో పాటు భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమత, పవన్ సింగ్, మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత సరస్వతి దేవి,రాజేశ్వరి మాత కాత్యాయని అలంకారాలతో దర్శనం

దేవరకొండ అక్టోబర్ 09 వార్త మిర్రర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 7వ రోజు బుధవారం నాడు శ్రీ వాసవి మాత సరస్వతి దేవి అలంకారంతోను రాజేశ్వరి మాత కాత్యాయని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన 12.30 నిమిషాలకు 108 మంది చిన్నారులచే సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు సాయంకాల పూజ అనంతరం వాసవి మహిళలచే ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కర్నాటి పురుషోత్తం కొండూరు ఆంజనేయులు గోవిందు కొండయ్య నీలా హరిబాబు బిక్కుమాండ్ల కోటయ్య గుద్దేటి సత్యం మాధవి బెజవాడ శేఖర్ జయంతి దామెర భరతయ్య విజయ సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి నీలా రవి



స్వాతి సముద్రాల నరహరి రాజేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు గట్టు మోహనయ్య వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# గిరిజన భూములు గిరిజనులకు దక్కేవరకు పోరాడుతాం.

### -CPI రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 9 :....రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, కొండకల్ తండ గిరిజన భూములు భూస్వాములు దౌర్జన్యంగా అక్రమంగా లాక్కోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో పర్యటించారు. కొండకల్ తండ గిరిజనులకు సంబంధించిన భూములు మరియు అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి పరిశీలించారు... ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కొండకల్ తండాలో 70 మంది రైతులపై 8 కేసులు బనాయించి వారి భూములు లాక్కోవడానికి భూస్వాములైనటువంటి విక్రం రెడ్డి మరి వారి సహచరులు ఇబ్బందులు పెడుతూ గిరిజన భూములు లాక్కున్నారు.... వివిధ సర్వే నెంబర్లలో మొత్తం 300 ఎకరాల భూమి గిరిజన భూములతో పాటు, దేవదాయ భూములు,చెరువు భూములు, అసైన్డ్ భూములు, బిల్డాకల్ భూములు, లావణ్య పట్టా మరియు ఇతర భూములు కబ్జా చేసుకుని యదేచ్ఛగా అపర్ణ కన్స్ట్రక్షన్ కంపెనీకి మరియు జీవీకే కంపెనీకి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని కోట్ల రూపాయలు దండుకునేందుకు భూస్వాములు పూనుకున్నారని ఇటువంటి చర్యను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గిరిజన భూములు గిరిజనులకు దక్కేవరకు ప్రభుత్వ భూములు ప్రభుత్వానికి చెందే వరకు పోరాడుతామని తండా ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురి కావద్దని పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన భూములు మరియు ప్రభుత్వ భూములు



అక్రమాలకు పాల్పడ్డ అపర్ణ కంపనీ జి వి కె కంపనీ పై చర్యలు తీసుకొని గిరిజన తండా వాసులకు న్యాయం చేయాలని ప్రభత్వాన్ని కోరారు సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నేతలు సుధీర్, సత్యం, జనార్దనరెడ్డి,వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య, శివ, మహిళా సంఘం మంజుల లలిత చేవెళ్ల నియోజక వర్గ సిపిఐ నేతలుతదితరులు పాల్గొన్నారు.

## ఎత్తయినా పర్వతాన్ని అధిరోహించిన ఆలూరు అన్నా చెల్లెలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 9



సోమవారం రోజున హిమాచల్ ప్రదేశ్ మనాలి లోని 14600 ఫీట్స్ (4250 మీటర్స్ ) కలిగిన మౌంట్ పతల్సు పర్వతాన్ని లెంకల మహిపాల్ రెడ్డి(ఇంటర్నేషనల్ మౌ%శీ%ట్రైనర్ , గిన్నిస్ వరల్డ్ రికార్డు హెూల్డర్ , పి డి ), దీకొండ శివరామకృష్ణ ( కోచ్ ) ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిఫెన్స్ మరియు స్పోర్ట్స్ అకాడమి నుండి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు లక్కం మనిరాజ్, రిషిత లు ...ఎస్ ఫర్ లైఫ్ సే నో టూ డ్రగ్స్ అనే టీమ్ తో పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టఆత్మకంగా చేపట్టిన సే నో టూ డ్రగ్స్ అనే నినాదాన్ని ఎంతో మంది యువతకు మాదాక ద్రావ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. పర్వతారోహనకు దాదాపు 12 గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత అయిన శ్రీ ముద్దసాని రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, భాస్కర్ రావు, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి హర్షం వ్యకం చేశారు



## ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాల

## మేనేజ్మెంట్ (టి పి డి ఎం ఏ - ఓయూ) చారిత్రాత్మక నిర్ణయం.

### - ఫీజు రీయింబ్స్మెంట్ బకాయిలు దసరా లోపు విడుదల

### చేయని పక్షంలో కళాశాలలు బందు

ఉస్మానియా యూనివర్సిటీ వార్త మిర్రర్ ప్రతినిధి ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల మేనేజ్మెంట్ వారు గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, దసరా లోపు విడుదల చేయని పక్షంలో దసరా తర్వాత (14-10-2024) ఓయూ పరిధిలో ఉన్న అన్ని కళాశాలలో నిరవధికంగా బందు చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉస్మానియా యునివర్సిటీ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఈ నారాయణ యాదవ్, డాక్టర్ నాగేష్ ,సుభాష్ గౌడ్, పరమేశ్వర్, సత్యనారాయణ, సురేష్ గౌడ్ ,సతీష్, స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, ఓయూ రిజిస్టర్ లక్ష్మీనారాయణ గారికి సి ఓ ఈ రాములు గారికి (టిపిడిఎంఏ - ఓయూ) ఫీజు బకాయిల విడుదల గురించి వినతి పత్రం అందచేయడం జరిగింది.



## దుర్గమ్మ తల్లికి ముక్కుపుడక సమర్పణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 09


దేవి నవరాత్రి ఉత్సవాల్లో చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజీ గూడెం లో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి తల్లికి ముక్కుపుడక కానుక సమర్పించిన పర్నె రజిత శివారెడ్డి దంపతులు తనంతరం శివా రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల వల్ల ప్రజలలో ఆధ్యాత్మికత చింతనతో పాటు భక్తి భావం నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, వాళ్ళందాసు సతీష్, రఘు, తదితరులు పాల్గొన్నారు..



## ప్రజలకు సేవ చేయడమే జన్మకు

## నిజమైన సార్థకం::::::: పొన్నగంటి కృష్ణయ్య

డిండి అక్టోబర్ 09 వార్త మిర్రర్ ప్రజలకు సేవ చేయడంలోనే జీవితానికి నిజమైన సార్థకం లభిస్తుందని ఆజన్మాంతం ప్రజాసేవలో కొనసాగుతానని టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తవక్లాపూర్ మాజీ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య అన్నారు.బుధవారం డిండి మండలంలోని తౌక్లపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, శ్రేయోభిలాషులు కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అలివేలు కృష్ణయ్య దంపతులు కార్యకర్తలు, శ్రేయోభిలాషుల నడుమ కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు.కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేయించి శాలువా,ఘజా మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా ఆపదలో ఇప్పటి వరకు అండగా ఉంటున్నానని మున్ముందు సైతం అండగా ఉంటానని ఆపద సమయంలో ప్రజలకు అండగా ఉండి తమకున్న దాంట్లో సహాయం చేసి ఆ కుటుంబాలకు అభయం అందించినపుడే నిజమైన సంతోషం లభిస్తుందని అన్నారు. తౌక్లపూర్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో కుర్చీ లు పంపిణీ

### - భక్త మార్కండేయ దేవాలయంలో కుర్చీలు అందజేసిన

### ప్రెసిడెంట్ శివ పార్వతి దంపతులు

దేవరకొండ అక్టోబర్ 09 వార్త మిర్రర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరందాసు శివ పార్వతి - సుదర్శన్ లు దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు కుర్చీలను అందజేశారు.అనంతరం వారికి ఆలయ కమిటీ వారు వారిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు జగదీశ్వర్, కమిటీ సభ్యులు మస్న మణిదీప్, చేరుపల్లి ఎల్లయ్య జయలక్ష్మి ఎర్వ కృష్ణయ్య,మస్నా గిరి, రావిరాల వీరయ్య, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, డిసి మోర శ్రీదేవి సెక్రెటరీ అలివేలు మంగ, డిసి పగిడిమర్రి శ్రీనివాసులు శిరం దాసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### - ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### - రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

దేవరకొండ అక్టోబర్ 09 వార్త మిర్రర్ :శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత బుధవారం నాడు దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఆర్యవైశ్యులు ఉన్న రాజకీయంగా ఎదుగుదల లేదని మున్సిపల్ చైర్మన్లే కాదు ఎమ్మెల్యేలు ఎంపీలు రాజ్యసభ స్థాయిలో ఆర్యవైశ్యులు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుని మార్చి వేరే పేరు పెట్టడం సరికాదని నేను ప్రభుత్వంలో ఉన్న మీ అందరితో పాటు పోరాడుతానని ఆమె కొనియాడారు.

## గ్రామప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు

### ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు పంతంగి వెంకటేష్ గౌడ్ అన్నారు. బతుకమ్మ పండుగా సందర్భంగా జిల్లా ప్రజలకు పంతంగి వెంకటేష్ గౌడ్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణ లో ఉందన్నారు.. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజుల పాటు తిరొక్క పూలతో.. ప్రతి రోజు వేడుకగా ఆడపడుచులు జరుపుకున్న గొప్ప పండగ అని చివరి రోజు సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మగా జరుపుకుంటామని, గ్రామాల్లో చెరువుల వద్ద వాగులవద్ద ఇంటిల్లిపాది సద్దిలు కట్టుకొని చేసుకొనే తెలంగాణ సాంప్రదాయాన్ని పరిడవిల్లె పండగ బతుకమ్మ అని అన్నారు. ప్రజలందరూ ఈ పండుగను వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు..



## చేగువేరా వర్ధంతి మరణం దేహానికే కాని ఆలోచన కాదు అన్యాయాన్ని ఎదిరించాలి. చేగువేరా

### - ప్రపంచంలో అది ఎక్కడున్నా ప్రతిఘటించాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 09జనసేన పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రం లక్కారంలో ప్రపంచ విప్లవీరుడు చేగువేరా వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి మాట్లాడుతూచేగువేరా 1928 జూన్ 14 అర్జెంటినాలో పుట్టి ప్రపంచ దేశాల స్వేచ్ఛ కోసం పోరాడినవాడు. మోటార్ సైకిల్ పై లాటిన్ అమెరికా దేశాలన్నింటినీ చుట్టివచ్చినవాడు, క్యూబా దేశానికి కి విప్లవంతో కాస్ట్రో తో కలసి స్వేచ్ఛని తీసుకొచ్చినవాడు. గెరిల్లా యుద్ధానికి ఆద్యుడు. మిలిటరీ యుద్ధ వ్యూహ నిపుణుడు, సైన్యాధిపతి. అంతేకాదు డాక్టరు, గొప్ప రచయిత కూడా. వందలాది పత్రికలకు కోకొల్లలుగా వ్యాసాలూ రాసి ప్రజల్లో చైతన్యం తెచ్చాడు. నిద్రపోతున్న జాతిని జాగృతం చేశాడు. మంచి కవిత్వం రాసిన విప్లవ కవి. జీవిత కాలంలోనే చాలా పుస్తకాలు రాసి ప్రచురించాడు చేగువేరా. అతను గెరిల్లా యుద్ధతంత్రం మీద రాసిన పుస్తకాన్ని మిలిటరీ ఎక్స్పర్ట్స్ ఇప్పటికీ అధ్యయనం చేస్తుంటారు. 9,అక్టోబర్ 1967 న బొలివియా దేశం కోసం పోరాడుతూ అమరుడయ్యాడు. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి, మర్ల శ్రీశైలం, అంతటి లోకేశ్, పబ్బు కృష్ణ, కొండూరి రాజు, రేగులగడ్డ అద్విత, అర్నవ్ తదితర సైనికులు పాల్గొన్నారు



## 10వ తరగతిలో 10/10 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95% మార్కులు సాధించిన షేర్ హొల్డర్స్ పిల్లలకు ప్రతిభా పురస్కారాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 09

సిటిజన్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చౌటుప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో 10/10 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95% మార్కులు సాధించిన షేర్ హొల్డర్స్ పిల్లలకు బుధవారం ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ కెవి సుబ్బయ్య మాట్లాడుతూ సిటిజన్ సొసైటీ ఆరు రాష్ట్రాలలో 42 శాఖల ద్వారా 4150 కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు 18 శాతం డివిడెంట్లు చెల్లించినట్లు చెప్పారు. 27 ఏళ్లుగా పదవ మరియు ఇంటర్మీడియట్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన షేర్ హొల్డర్స్ పిల్లలకు పురస్కారాలు అందించినట్లు చెప్పారు 2023-24 సంవత్సరంలో తొమ్మిది మంది పిల్లలకు పదివేల నగదు ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ జే.పూర్ణయ్య సిబ్బంది సిహెచ్.రాహుల్ కే.కౌశిక్,కే.కృష్ణ,పి.పద్మ పాల్గొన్నారు.

## సమాజ్వాది పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహనీయుల వర్ధంతులు...జయంతీ వేడుకలు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 9....మాన్యవార్ కాన్సిరాం వర్ధంతి అక్టోబర్ 9 నుండి మొదలై నేతాజీ మూలయం సింగ్ యాదవ్, డాక్టర్ రామ్ మనోహర్, లోహియ వర్ధంతు లతోపాటు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతిని కూడా అక్టోబర్ 9 నుండి 12 వరకు సమాజ్వాది పార్టీ నిర్వహిస్తు%శీ%దని నాయకులు పేర్కొన్నారు.కాన్షిరాం వర్ధంతి వేడుకలో పలు సమాజ్వాది రాష్ట్ర నాయకులు భాగం పంచుకున్నారు. భారతదేశ రాజకీయాలను మలుపు తిరగటంలో కాన్షిరామ్ నాయకత్వం కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా 'మిలే మూలాయం కాన్షిరాం' జోడితో ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో దళిత, ఓ బి సి, మైనారిటీలు అధికారాన్ని అందుకోవటంలో ముఖ్యపాత్ర వహించారు. ఇది స్వాతంత్ర్య అనంతరం భారత దేశ చరిత్రలో గొప్ప మలుపు. వ్యవస్థీకృతమైన కాంగ్రెస్- బిజెపి లను ఓడించి మూలయం సింగ్ యాదవ్ నాయకత్వంలో ఎస్పీ, బీఎస్పీలు 1993 లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. దీని పర్యవసానం దేశంలో నలుమూలల ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓ బీసీల రాజకీయ చైతన్య%శీ% ముందుకు వచ్చింది.సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ 2024 జనరల్ ఎలక్షన్స్ లో సామాజిక న్యాయం ప్రాధాన్యత పెరగడానికి బీసీ, బహుజన చైతన్యం ఎంతో తోడ్పడిందని అన్నారు. దాంట్లో భాగంగా అఖిలేష్ యాదవ్ పిడిఏ వ్యూహంతో పలు చిన్న కులాలకు టికెట్లు ఇచ్చి భాగస్వామ్యం కల్పించడంతో బిజెపిని ఓడించడం సులభమైంది అన్నారు. ముఖ్యంగా కులగనన, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ చైతన్యంతో ఎస్సీ, బీసీలు కదలడంతో బిజెపి ఓడిపోవడం జరిగింది. ఇదే ఎజెండా నేడు దేశస్థాయిలో చర్చనీయాంశమయ్యింది. సింహాద్రి మాట్లాడుతూ తెలంగాణలో కులగనన అంశం బలంగా రాజకీయ చర్చతో ఉద్యమం వైపు నడుస్తున్నది. జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ఇండియా అలయన్స్ లో భాగంగా సామాజిక న్యాయ ఎ జెండాని జాతీయ ఎజెండాగా చేయడంలో సఫలీకృతులైనారు. కాన్సిరాం వర్ధంతి సభలో రాష్ట్ర నాయకులు ఉపన్యసిస్తూ కాంగ్రెస్ పార్టీ తన కామారెడ్డి ఎలక్షన్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కులగననను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు స్థానిక సంస్థలలో జరగబోయే ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతనే ఎన్నికలకు పోవాలని కోరారు. సామాజిక న్యాయం ద్వారానే బీసీ, ఎస్సీలకు అధికారం వస్తుందని అన్నారు. సమాజ్వాది పార్టీ డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆలోచన విధానంతోపాటు కాన్షిరామ్ గారి స్ఫూర్తితో, మూలయం సింగ్ యాదవ్, పోరాటంతో ముందుకు పోతుందని తెలిపారు.సమాజ్వాది పార్టీ తెలంగాణలో బీసీలను అధికారం వైపు నడిపిస్తూ వెనుకబడిన వర్గాల విముక్తికై పోరాడుతుందని గోవర్ధన్ పేర్కొన్నారు. కులగనన ఒక విప్లాత్మకరమైనదని, 'పిఛ్డొంకా ఇంక్విలాబ్' (వెనుకబడ్డోల్ల విప్లవం) కోసం సమాజ్వాది పార్టీ ఎల్లప్పుడు ఉద్యమిస్తుందని పలు వక్తలు అన్నారు.హైదరాబాదులో నిర్వహించిన కాన్షిరాం వర్ధంతి సభలో రాష్ట్ర నాయకులైన మహమ్మద్ వజీద్, రిజ్వాన్, శ్రీహరి ముదిరాజ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ములు పాడి రైతులవి సోకులు ఆడారు కుటుంబానిది



విశాఖపట్నం వార్త మిర్రర్ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కామెంట్స్,పాడి ఆవు లాంటి విశాఖ డైరీ నుంచి శక్తి కి మించి అవినీతితో పితికి ఒట్టి పోయేలా చేసింది ఆడారు కుటుంబం,కొడుకులు కూతురు ఆడపడుచులు బావ మరుదులు అంతా వాళ్లే...కార్మికులు కష్టాన్ని కళాఖండ చేసితినేశారు,చివరికి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్టు...టిడిపి లో శాసన సభ్యులు ఓటమి కూడా కృషి చేసిన ఘనత ఆడారు కుటుంబానిది,సొమ్ములు పాడి రైతులవి సోకులు ఆడారు కుటుంబానిది ఆడారు రాజకీయంగా చేసే ప్రతి పనీ విశాఖ డైరీ నుంచి ఉన్న నిధులే చివరికి సిద్ధం సభలకు విశాఖ డైరీ మజ్జిగ ప్యాకెట్లు పంచి డైరి సొమ్ము వైసిపి పాలు చేశారు,అనేక సంక్షోభాలు ఎదురుకున్న విశాఖ డైరీ దివాళా కు తలుపులు తెరిచేలా చేశారు,రెండు వేల కోట్ల టర్నవర్ తో ఉన్న విశాఖ డైరీ నేడు నష్టాలలో ఉంది... అప్పులు తీసుకునే పరిస్థితిలో ఉంది మెరకముడిదాం మండలం గర్భం గ్రామంలో విశాఖ డైరీ పేరుతో 50 ఎకరాల భూమిని కొన్నారు ఈ భూముల వ్యవహారంలో 10 కోట్ల రూపాయలను ఆడారి కుటుంబం కొట్టేసిందివిశాఖ డైరీ ఎంప్లాయిస్ కి ఇల్లు కట్టిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుంచి 86 వేల రూపాయలు వసూలు చేశారుఉదోగులు డబ్బులతో నరవ వద్ద మూడు ఎకరాల భూమిని కొని అందులో 90 సెంట్లు భూమిని ఆడారి కుటుంబ సభ్యులు ఉచితంగా రాయించు కున్నారు మిగిలిన భూమిని ఓ వైసిపి నేతకి డెవలప్మెంట్ కి ఇచ్చి అందులో కొన్ని ప్లాట్ లను ఆడారి కుటుంబం కొట్టేసింది పి ఎస్ ల్ ట్రస్ట్ లో ఉన్న ఆరు కోట్ల రూపాయలు నగదు ఆడారి ఆనంద్ ఎన్నికల్లో రాజకీయం కోసం వాడుకున్నారు 28 లక్షల విశాఖ డైరీ డబ్బులతో వాల్తేర్ క్లబ్ లో ఎమ్ డి ఎస్ వి రమణ పేరుతో సభ్యత్వం తీసుకున్నారు విశాఖ డైరీ ఆస్తులను డైరెక్టర్లకు దారా దత్తం చేశారువిశాఖ లో ఆడారి కుటుంబం చిన్నగదిలి సర్వే నెంబర్ 13,21,26 లొ 7.96 ఎకరాల 500 కోట్లు విలువ చేసిన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వ్యాపారం చేస్తున్నారు ఈ భూమిని చేజెక్కించుకోవడం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 200 కోట్లు ఇచ్చారు,విలువైన భూమిని కబ్జా చేస్తే జిల్లా అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారులిఆడారి కుటుంబం పాడి రైతుల కష్టాన్ని దోచుకుని విలాసాలకు ఖర్చు పెడుతున్నారుఆడారి ఆనంద్ అమెరికాలోని 500 ఎకరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డైరీ సొమ్ముతో పెట్టుబడి పెట్టారు విశాఖ డైరీ లో జరిగిన అక్రమాలు, అవినీతిపై సీఎం చంద్రబాబు నాయుడు కి, ఆదాయక పన్ను శాఖకు, సిబిఐ కి,ఈ డి కి,న్ డి డి బి కి ఫిర్యాదు చేశా విశాఖ డైరీ సంపదను, పాడి రైతుల కష్టాన్ని దోచుకున్న ఆడారి కుటుంబం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

## పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రైవేట్‌వారికివొద్దు

### పోర్టు నిధులతో అభివృద్ధి చేయాలని సిపిఎం 11న ధర్నా

### -మీడియా సమావేశంలో సిపిఎం కార్యదర్శి జగ్గునాయుడు వెల్లడి



విశాఖపట్నం వార్త మిర్రర్ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను ప్రైవేట్‌వారికి పిపిపి పద్ధతిలో ఇచ్చే ఆలోచన తక్షణమే విరమించుకోవాలని, పోర్టు నిధులతోనే అభివృద్ధి చేసి పోర్టు ఉద్యోగులు, కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన సాలిగ్రామంపురం వద్ద ఉన్న పోర్టు హాస్పిటల్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మీడియాకు తెలిపారు. జగదాంబ దరి నండూరి ప్రసాదరావు భవనంలో బుధవారం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు, వి.కృష్ణారావులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌లో జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ 1984లో 150 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలందించిందన్నారు. కోవిడ్ సమయంలో కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలకు వైద్యం అందించి ప్రాణాలను రక్షించిందన్నారు. ఇప్పుడు దీనిని 300 పడకల మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడాన్ని సిపిఎం పార్టీస్వాగతిస్తుందన్నారు. అయితే దీనిని పిపిపి పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదు. టెండర్లను పిలవడం రద్దుచేయాలన్నారు. 300పడకల ఆసుపత్రి నిర్మించి కేవలం 80పడకలు మాత్రమే ఉద్యోగులకు కేటాయిస్తామని చెప్పడాన్ని సిపిఎం పార్టీ తీవ్ర వ్యతిరేకిస్తుందన్నారు. 40వేల మంది ఆఫీసర్స్, ఉద్యోగులు, కార్మికులు, మాజీ ఉద్యోగుల కుటుంబాలు ఈ హాస్పిటల్‌లోనే వైద్యం పొందుతున్న సంగతి కేంద్ర బిజెపి ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం మర్చిపోరాదన్నారు. మంచి లాభాల్లో ఉన్న విశాఖపట్నం పోర్టు ప్రభుత్వరంగ సంస్థలో ఉంటూ మంచి లాభాలార్జించింది. క్రమేణా బెర్త్‌లు ప్రైవేటీకరించడం, స్టేడియం, భూములన్నీ ప్రైవేట్‌వారికి దారాధత్తం చేయడానికి పూనుకుంది. 2022%-%23 ఆర్థిక సంవత్సరంలో 380కోట్లు లాభాలతో నడిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 171 కోట్లు పన్నులు చెల్లించింది. కార్గోహాండ్లింగ్‌లో దేశంలో రికార్డులు సాధించింది. ఈ లాభాలకు కారణం ఉద్యోగులు, కార్మికులు. సంస్థ లాభాలకోసం పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాలను కాపాడాల్సిన యాజమాన్యం ప్రైవేట్ లాభాలు కోసం చూడటం సరైనది కాదు. తక్షణమే విశాఖపోర్టు నిధులతో హాస్పిటల్ నిర్మాణం చేపట్టి ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేసారు. 11న పోర్టు హాస్పిటల్‌వద్ద జరిగే ధర్నాలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## మాదిగ విద్యార్థుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.

### - ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 9... ఎస్సీ వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటుకి కి ఆదేశాలిచ్చి 60 రోజుల్లో కచ్చితంగా కమిషన్ రిపోర్ట్ ఇవ్వాలని, ఇచ్చిన తర్వాతే తెలంగాణ రాష్ట్రంలో నూతన ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయాలని అధికారులను ఆదేశించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మాదిగ జాతి పక్షాన ప్రత్యేకంగా మాది గ విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతం కావడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నటువంటి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకి సబ్ కమిటీ చైర్మన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్కి మాదిగ ఎమ్మెల్యేలు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి యావత్తు అండగా నిలవాల్సిన సందర్భం ఇది అని వలిగొండ నరసింహ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన పత్రిక సమావేశంలో అన్నారు.



## పెద్ద కంపెనీ ఆఫర్‌ను తిరస్కరించి.. మేనమామ సలహాతో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన రతన్ టాటా..

ఈ రోజు రతన్ టాటా మన మధ్య లేకపోయినా, ఆయన స్మృతి 140 కోట్ల మంది దేశ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంటుంది. రతన్ టాటా ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన పారిశ్రామికవేత్తలలో ఒకరు. అయినప్పటికీ అతను బిలియనీర్ల జాబితాలో ఎప్పుడూ కనిపించలేదు. ఈ రోజు రతన్ టాటా మన మధ్య లేకపోయినా, ఆయన స్మృతి 140 కోట్ల మంది దేశ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉంటుంది. రతన్ టాటా ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన పారిశ్రామికవేత్తలలో ఒకరు. అయినప్పటికీ అతను బిలియనీర్ల జాబితాలో ఎప్పుడూ కనిపించలేదు. అతను ఆరు ఖండాల్లోని 100 కంటే ఎక్కువ దేశాలలో విస్తరించి ఉన్న 30 కంటే ఎక్కువ కంపెనీలను కలిగి ఉన్నాడు. అయినప్పటికీ అతను సాధారణ జీవితాన్ని గడిపారు. టాటా ఒక సాధారణ వ్యక్తిత్వం కలిగిన కార్పొరేట్ దిగ్గజం. అతను తన మర్యాద, నిజాయితీ ఆధారంగా విభిన్నమైన ఇమేజ్‌ని సొంతం చేసుకున్నారు.